Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం


Follow

పేజీలు 10

సోమవారం, సెప్టెంబరు 8, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## తెలుగు రాష్ట్రాల్లో తెరుచుకున్న ఆలయాలు



హైదరాబాద్: ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో కనిపించిన చంద్ర గ్రహణం ముగిసింది. భారత్‌లో కూడా అర్ధరాత్రి 2.25 గంటలు దాటాక పూర్తి గ్రహణం వీడింది. అనంతరం సోమవారం తెల్లవారుజాము నుంచే తెలుగు రాష్ట్రాల్లో ఆలయాలు తెరుచుకున్నాయి. తిరుమల శ్రీవారి ఆలయం తెరుచుకుంది. సుమారు 12 గంటల అనంతరం మహా ద్వారం తెరిచారు. గ్రహణం వీడటంతో ఆలయ శుద్ధి, పుణ్యాహవచనం చేశారు అర్చకులు. అనంతరం సుప్రభాతం ప్రారంభమైంది. ఉదయం ఆరు గంటల నుంచి దర్శనం ప్రారంభమై కొనసాగుతోంది.

## అలైన్‌మెంట్ మారాలంటే ప్రభుత్వం మారాలేమో!



- ట్రిపుల్ ఆర్ నిర్వాసితులకు అన్యాయం జరగనివ్వను
- పదవి ఇస్తానన్నా తలొగ్గను, ఈ ప్రాంత ప్రజలే నాకు ముఖ్యం
- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



## నెల్లుట్ల రమాదేవికి కాళోజీ పురస్కారం

::: ఈ నెల 9న రవీంద్రభారతిలో పురస్కార ప్రదానం



## బిఆర్ఎస్‌లోనే ఉన్నాను.. ఏ పార్టీ కండువా కప్పుకోలేదు: బండ్ల



# ఆకాశంలో బ్లడ్‌మూన్

- రాత్రి 8.58 గంటలకు ఆరంభమైన సంపూర్ణ చంద్రగ్రహణం
- 11.41 గంటలకు బ్లడ్‌మూన్‌గా మారిన చందమామ
- తెల్లవారు జామున 2.25గంటలకు విడిచిన గ్రహణం


న్యూఢిల్లీ : ఖగోళ అత్యద్భుత ఘట్టంగా ఆదివారం సంపూర్ణ చంద్ర గ్రహణం ఆవిష్కృతం అయింది. భారతదేశంలో ఆదివారం రాత్రి 8.58 గంటలకు గ్రహణం ఆరంభమైంది. ఖగోళ పరిశోధనలకు అరుదైన అవకాశంగా గ్రహణం నిలిచింది. ఇదే దశలో తరతరాల సాంప్రదాయాలు, ప్రజల విశ్వాసాల క్రమంలో ఆదివారం సాయంత్రం నుంచే గ్రహణం పట్ల జాగ్రత్తలు తీసుకుంటూ జనం గడిపారు. పలు చోట్ల రాత్రి పది తరువాత జన సంచారం తగ్గింది. ఈ గ్రహణకాలం మొత్తం నిడివి 82 నిమిషాలుగా ఖరారు అయి ఉంది. రాత్రి పూట 11.41 ప్రాంతంలో చంద్రుడికి సూర్యుడికి మధ్య భూమి నీడ అడ్డుపడిన దశలో చంద్రుడు ఎరుపు రంగులో కన్పించిన ఘట్టం బ్లడ్‌మూన్‌గా వ్యవహరిస్తారు. తెల్లవారుజామున 2.25 వరకూ ఈ గ్రహణం ఉంటుందని ప్లానిటోరియం అధికారులు తెలిపారు. భారత్‌తో పాటు న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, యూరప్‌దేశాల్లో ఈ చంద్ర పరిణామం కన్పించింది. చంద్రుడు 82 నిమిషాల పాటు

(మిగతా 2వ పేజీలో)

# ‘గోదావరి’కి నేడు సీఎం శంకుస్థాపన

### రూ.7,360 కోట్ల అంచనాతో జరగనున్న గోదావరి రెండు, మూడో దశ పనులు


- మల్లన్నసాగర్ నుంచి 20 టీఎంసీల తరలింపు
- 2027 డిసెంబర్ నాటికి హైదరాబాద్‌కు రోజు నల్లా నీళ్లు
- రూ.298 కోట్ల ‘కోకాపేట్’ ప్రాజెక్టుకూ శంకుస్థాపన
- రూ.1,200 కోట్ల ఓఆర్ఆర్ రెండో దశ ప్రాజెక్టు ప్రారంభోత్సవం





హైదరాబాద్: హైదరాబాద్ నగర తాగునీటి అవసరాలను 2027 డిసెంబర్ నాటికి తీర్చడంతో పాటు నగరంలో రోజూ నల్లా నీటిని సరఫరా చేయాలనే లక్ష్యంతో ప్రతిపాదించిన గోదావరి తాగునీటి పథకం రెండు, మూడో దశ పనులకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి సోమవారం గండిపేట వద్ద శంకుస్థాపన చేయనున్నారు. తాగునీటి సరఫరాకు సంబంధించిన మరో రెండు ప్రాజెక్టులకు కూడా సీఎం శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేయనున్నారు. రూ.7,360 కోట్ల అంచనాలతో హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ (హామ్) విధానంలో గోదావరి తాగునీటి పథకం రెండు, మూడో దశ పనులు చేపట్టనున్నారు. మూసీ నదీ పునరుజ్జీవన పథకంలో భాగంగా చేపట్టనున్న ఈ ప్రాజెక్టు ద్వారా మల్లన్నసాగర్ నుంచి గోదావరి జలాలను ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాలకు తరలిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం

(మిగతా 2వ పేజీలో)



# రిజర్వేషన్లకు చట్టబద్ధత తర్వాతే ఎన్నికలకు

- బీసీ రిజర్వేషన్లకు బండి సంజయ్, కిషన్‌రెడ్డిలే అడ్డు
- బీజేపీ బండారం బయట పెట్టేందుకే 15న కామారెడ్డిలో సభ
- పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్

కామారెడ్డి: స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత సాధించిన తర్వాతే ఎన్నికలకు వెళతామని టీపీ సీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఆలస్యమైనా సరే రిజర్వేషన్లకు చట్టబద్ధత సాధిస్తామన్నారు. బీసీలకు అన్యా యం చేస్తున్న బీజేపీ బండారాన్ని బయటపెట్టి, రిజర్వేషన్లకు అడ్డుతగిలేవారి భరతం పట్టేందుకు ఈనెల 15న కామారెడ్డి లో రెండు లక్షల మందితో సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభకోసం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆదివారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేశ్‌గౌడ్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కామారెడ్డి వేదికగా చేసిన డిక్లరేషన్‌లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామన్న వాగ్దానం మేరకు తాము అధికారంలోకి రాగానే శాస్త్రీయ పద్ధతిలో కులగణన చేసి, బీసీల జనాభా లెక్కలు తేల్చామన్నారు. దీని ప్రకారం బీసీలు 56.33 శాతం మంది ఉన్నట్లు తేలిందని, అందుకు అనుగుణంగా స్థానిక సంస్థలతో పాటు

(మిగతా 2వ పేజీలో)

# సిఎం రేవంత్‌తో 9 మంది ఫిరాయింపు ఎమ్మెల్యేల భేటీ



- సమాలోచనలు ఆందోళన వద్దు
- న్యాయ నిపుణుల సలహా తీసుకోవాలని సిఎం సూచన?
- కడియం గైర్హాజరు

హైదరాబాద్ : బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన ఎమ్మెల్యేలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీం కోర్టు స్పీకర్‌కు సూచించడం, మరోవైపు స్పీకర్ నుంచి నోటీసులు రావడంతో ఏమి చేద్దామన్న అంశంపై చర్చించేందుకు ఫిరాయింపు ఎమ్మెల్యేలుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న తొమ్మిది మంది ఎమ్మెల్యేలు ఆదివారం సాయంత్రం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డితో అత్యవసరంగా సమావేశమయ్యారు. బీఆర్ఎస్‌కు చెందిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరగా, వీరిలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి మినహా మిగతావారంతా సీఎంతో భేటీ అయ్యారు. ఇలా ఉండగా తమ నియోజకవర్గానికి చెందిన అభివృద్ధి పనులపై చర్చించేందుకే ముఖ్యమంత్రిని కలిసిన ఏమ్మెల్యేలు చెప్పినప్పటికీ వారు మాత్రం తమకు స్పీకర్‌కు నుంచి అందిన నోటీసులపై చర్చించినట్లు సమాచారం. కాగా ఇప్పటికే ఇద్దరు ఎమ్మెల్యేలు స్పీకర్ ఇచ్చిన నోటీసులకు వివరణ కూడా ఇచ్చారు. మిగతా వారు సీఎం తో చర్చించాక నిర్ణయం తీసుకోవాలని భావిస్తోన్నట్టు తెలిసింది. కాగా తాము పార్టీ ఫిరాయించలేదని, ఒక ఎమ్మెల్యేగా సీఎంను మర్యాద పూర్వకంగా కలిసినప్పుడు శాలువా కప్పారే తప్ప కాంగ్రెస్ కండువా

(మిగతా 2వ పేజీలో)



# కాంగ్రెస్ పాలనలో దీనస్థితికి గురుకులాలు

### ::: హరీష్‌రావు

హైదరాబాద్: కాంగ్రెస్ పాలనలో గురుకుల విద్యావ్యవస్థ దీనస్థితికి చేరడం శోచనీయం అని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు పేర్కొన్నారు. విష జ్వరాలు, పాముకాట్లు, ఎలుక కాట్లు, కుక్కకాట్లు, ఫుడ్ పాయిజనింగ్‌తో విద్యార్థులు ఆస్పత్రుల పాలై ప్రాణాలు కోల్పోయే పరిస్థితి దాపురించిందని ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. గురుకులాల్లో పనిచేస్తున్న 2500 మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి రెండు నెలల నుంచి జీతాలు ఇవ్వని దుస్థితి ఉందని అన్నారు. ఉపాధ్యాయుల దినోత్సవం నాడు ఆడంబరంగా ప్రకటనలు చేయడం కాదు..ముందు వారికి సకాలంలో జీతాలు చెల్లించాలని సిఎం రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా తానే ఇక నుండి గురుకులాలను పర్యవేక్షిస్తానని చెప్పిన మాటలు నీటి మూటలు అయ్యాయి..కల్తీ ఆహారం పెడితే జైలుకే అని ఇచ్చిన ప్రకటనలు గాలి మాటలయ్యాయని విమర్శించారు. కెసిఆర్ హయాంలో

(మిగతా 2వ పేజీలో)

# వరంగల్‌లో భారీ వర్షం

### నీట మునిగిన వరంగల్, హన్మకొండ జిల్లా కేంద్రాలు



వరంగల్ : వరంగల్ ఉమ్మడి జిల్లాలో ఆదివారం ఉదయం భారీ వర్షం కురిసింది. వరంగల్, హనుమకొండ జిల్లా కేంద్రాలు వరదలతో నీట మునిగి పోయాయి. రెండు గంటల పాటు ఏకధాటిగా కురిసిన భారీ వర్షానికి వరంగల్ మహానగరంతోపాటు రూరల్ జిల్లాల్లో వరదలు ఏరులై పారాయి వరంగల్ నగరంలోనీ హనుమకొండ వరంగల్ జిల్లా కేంద్రాల్లోని చౌరస్తాలు లోతట్టు ప్రాంతాలు అంబేద్కర్ భవన్ ప్రాంతంతో పాటు వరంగల్ లోని అండర్ బ్రిడ్జి ప్రాంతం భారీ వరదలతో నీట మునిగిపోయాయి అండర్ బ్రిడ్జికి భారీగా వరద నీరు చేరడంతో ఐదు ఫీట్ల వరకు నీరు చేరి చేరింది. అందులో నుండి ఆర్టీసీ బస్సులు ఆటోలు

(మిగతా 2వ పేజీలో)

వాయిస్ టుడే

ఆదివారం,
సెప్టెంబరు 7, 2025

# ‘గోదావరి’కి నేడు సీఎం శంకుస్థాపన

40 శాతం పెట్టుబడి పెట్టనుండగా, 60 శాతం వాటాను నిర్మాణ సంస్థ భరించనుంది. రెండేళ్లలో ఈ ప్రాజెక్టు పూర్తి చేయాలని ప్రభుత్వం గడువు విధించింది. మల్లన్నసాగర్ నుంచి మొత్తం 20 టీఎంసీల నీళ్లను తరలించి ఆ నీళ్లతో ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జలాశయాలు నింపడంతో పాటు మూసీ పునరుజ్జీవనానికి 2.5 టీఎంసీలను విడుదల చేస్తారు. మిగిలిన 17.50 టీఎంసీల జలాలను హైదరాబాద్ తాగునీటి అవసరాలకు వినియోగిస్తారు. మార్గమధ్యలో ఉన్న 7 చెరువులను కూడా నింపుతారు.

**ఓఆర్ఆర్ రెండో దశ ప్రాజెక్టు ప్రారంభం**

ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) రెండో దశలో భాగంగా రూ.1,200 కోట్లతో జీహెచ్‌ఎంసీ, ఓఆర్ఆర్ పరిధిలోని మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లు, గ్రామ పంచాయితీలకు తాగునీటి సరఫరా చేసేందుకు నిర్మించిన ప్రాజెక్టును ముఖ్యమంత్రి సోమవారం ప్రారంభించనున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా 71 రిజర్వాయర్లు నిర్మించగా, ఇటీవల కొత్తగా నిర్మించిన 15 రిజర్వాయర్లను సీఎం ప్రారంభిస్తారు. ఈ ప్రాజెక్టు ద్వారా సరూర్‌నగర్, మహేశ్వరం, శంషాబాద్, హయత్‌నగర్, ఇబ్రహీంపట్నం, ఘట్‌కేసర్, కీసర, రాజేంద్రనగర్, శామీర్‌పేట్, మేడ్చల్, కుత్బుల్లాపూర్, ఆర్‌సీపురం, పటాన్‌చెరు, బొలారంతో సహా మొత్తం 14 మండలాల్లోని 25 లక్షల మందికి తాగునీరు అందుతుంది.

**నియో పోలిస్ సెజ్‌కు తాగునీటి సరఫరా..**

కోకాపేట్ లేఅవుట్ సమగ్ర అభివృద్ధి%-%నియో పోలిస్ సెజ్‌కు తాగునీటి సరఫరాతో



పాటు మురుగునీటి వ్యవస్థను అభివృద్ధి చేసే ప్రాజెక్టుకు సీఎం శంకుస్థాపన చేయనున్నారు. రూ.298 కోట్లతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తి చేసి 13 లక్షల మంది జనాభాకు లబ్ధి కలిగించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

# సిఎం రేవంత్‌తో 9 మంది ఫిరాయింపు ఎమ్మెల్యేల భేటీ

కప్పుకోలేదన్నద్నది వీరి వాదన. ఇదే కోణంలో స్పీకర్‌కు లిఖితపూర్వక సమాధానం ఇచ్చిన ఎమ్మెల్యేల మాదిరిగా మిగతా వారు కూడా సమాధానం ఇవ్వాలని ఈ సందర్భంగా నిర్ణయించినట్లు సమాచారం. వివిధ సమావేశాలకు వెళ్ళినప్పుడు వేర్వేరు పార్టీల కార్యకర్తలు ఉత్సాహంగా కండువా కప్పుతుంటారని, గుళ్ళు గోపురాలకు వెళ్ళినప్పుడు కూడా గౌరవపూర్వకంగా కండవా కప్పుతుంటారన్న అంశాన్నీ స్పీకర్‌కు సమర్పించే సమాధానంలో పేర్కొనాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఇంకా ఈ విషయమై న్యాయ నిపుణులతో సలహా తీసుకోవాలని ముఖ్యమంత్రి వారికి సూచించినట్లు తెలిసింది. అయితే తమ పార్టీ ఎమ్మెల్యేలు 10 మంది కాంగ్రెస్‌లో చేరినందున రాజ్యాంగంలోని పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద అనర్హత వేటు వేయాలని బిఆర్ఎస్ నేతలు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఫిరాయింపు ఎమ్మెల్యేల గురించి పూర్తి ఆధారాలతో స్పీకర్‌కు ఫిర్యాదు చేస్తే కనీసం వారికి నోటీసులు కూడా ఇవ్వలేదని బిఆర్ఎస్ తరపు న్యాయవాది కోర్టులో వాదన వినిపించారు. అనర్హత పిటిషన్లపై వాదనలు విన్న సుప్రీం కోర్టు ఈ వ్యవహారంపై మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు సూచించింది.

**ఎలా జాప్యం చేయవచ్చు..**

పది మంది ఎమ్మెల్యేలు ఒకేసారి కాకుండా వేర్వేరుగా కాంగ్రెస్‌లో చేరారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కార్యాలయం నుంచి వచ్చిన నోటీసులకు ఈ నెల 2వ తేదీలోగా సమాధానం ఇవ్వాల్సి ఉండగా, తమకు ఈ గడువు సరిపోదని, మరో 10 రోజుల గడువు కావాలని ఎమ్మెల్యేలు కోరారు. స్పీకర్ నుంచి వచ్చిన నోటీసులకు సమాధానాలు వేర్వేరు తేదీల్లో అందజేయాలని భావించారు. స్పీకర్ వద్ద విచారణ ప్రారంభమైన తర్వాత ఎమ్మెల్యేల తరఫు న్యాయవాది గడువు కోరాలని, ఇలా పది మంది ఎమ్మెల్యేల తరపున విచారణ వేర్వేరు నెలల్లో ప్రారంభం కావడంతో, అంత తొందరగా తుది నిర్ణయం తీసుకోకుండా జాప్యం జరిగేందుకు అవకాశం ఉంటుందన్న ఆలోచన చేశారు. పైగా తాము ప్రజా సమస్యలపైనే ముఖ్యమంత్రిని కలిసామని, ఎమ్మెల్యేగా తమ హక్కు అని చెప్పేందుకు అవకాశం ఉందన్న వాదన బలంగా వినిపించినట్లయితే స్పీకర్ ఆ వాదనతో సంతృప్తి చెంది కేసు కొట్టి వేసేందుకు అవకాశం ఉంటుందన్న అంశంపై చర్చించారు.

**సుప్రీం కోర్టు ఏం చెప్పబోతున్నారు?**

మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీం కోర్టు స్పీకర్‌కు సూచన చేసినందున, ఫిరాయింపు ఎమ్మెల్యేలకు నోటీసులు పంపించడం జరిగిందని, వారు మరో పది రోజుల గడువు కోరారని, విచారణ కూడా చేపట్టామని చెప్పేందుకు ఆస్కారం ఉందని వారు భావించినట్లు తెలిసింది.

**సురేష్ రెడ్డి స్పీకర్‌గా ఉన్నప్పుడు..**

ప్రస్తుత బిఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు కెఆర్ సురేష్ రెడ్డి లోగడ అంటే ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో స్పీకర్‌గా ఉన్నప్పుడు ఎమ్మెల్యేల అనర్హత పిటీషన్లపై సుదీర్ఘంగా విచారణ



కొనసాగించి, ఎన్నికల నోటిఫికేషన్ వెలువడేందుకు ఒక రోజు ముందు ముగ్గురు ఎమ్మెల్యేలపై మాత్రమే అనర్హత వేటు వేసి, మిగతా ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించలేదని తేల్చడం గురించి కూడా ముఖ్యమంత్రి సమక్షంలో జరిగిన సమావేశంలో చర్చించినట్లు సమాచారం.

**ఆందోళన వద్దన్న సిఎం రేవంత్**

ఇదిలాఉండగా పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రి భరోసా ఇచ్చినట్లు తెలిసింది. అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశం ముగిసిన అనంతరం వారు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ తాము పార్టీ ఫిరాయించలేదని, బిఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నామని చెప్పారు. నియోజకవర్గాల్లోని సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి వీటిని త్వరితగతిన పరిష్కరించాలని కోరామని వారు తెలిపారు. ముఖ్యమంత్రిని కలిసేందుకు పార్టీ అధినాయకత్వం అనుమతి పొందారా? అని ప్రశ్నించగా, ప్రజా సమస్యలపై ముఖ్యమంత్రిని కలిసేందుకు కూడా అనుమతి తీసుకోవాలా? అని వారు ఎదురు ప్రశ్నించారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిలో కడియం శ్రీహరి మినహా మిగతా వారంతా ముఖ్యమంత్రిని కలిసారు.

**ఫిరాయింపు ఎమ్మెల్యేలు వీరేః**

తెల్లం వెంకట్రావు (భద్రాచలం), 2) ప్రకాశ్ గౌడ్ (రాజేంద్ర నగర్), 3) బండ్ల కృష్ణమోహన్ రెడ్డి (గద్వాల్), 4) మహిపాల్ రెడ్డి (పటాన్‌చెరు), 5) అరికెపూడి గాంధీ (శేరిలింగంపల్లి), 6) పోచారం శ్రీనివాస్ రెడ్డి (బాన్సువాడ), 7) సంజయ్ కుమార్ (జగిత్యాల), 8) కాలె యాదయ్య (చేవెళ్ళ), 9) దానం నాగేందర్ (ఖైరతాబాద్), 10) కడియం శ్రీహరి (స్టేషన్ ఘన్‌పూర్).



# అలైన్‌మెంట్ మారాలంటే ప్రభుత్వం మారాలేమో!

సంస్థాన్ నారాయణపురం: తనకు అన్యాయం జరిగినా ఊరుకున్నానని, కాని ప్రజలకు అన్యాయం జరిగితే మాత్రం ఊరుకోనని, ఎంతదూరమైనా వెళతాననిమునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. ట్రిపుల్ ఆర్ రద్దయినా సరే భూ నిర్వాసితులకు అన్యాయం జరగనివ్వనని భరోసా ఇచ్చారు. యాదాద్రి భువనగి రి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేం ద్రంలోని రా ఘవేంద్ర ఫంక్షన్ హాలులో ట్రిపుల్ ఆర్ దక్షిణ భాగానికి సంభంధించిన భూ నిర్వాసితులతో ఆదివారం ఎమ్మెల్యే రాజ్‌గోపాల్‌రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ భాగం అలైన్‌మెంట్ మారితే ఉత్తర భాగం మారాలి, ఉత్తర భాగం మారాలంటే ప్రభుత్వమే మారాలేమో అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజలే తన బలం.. బలగమని వారి కోసం ఎ లాంటి పోరాటానికైనా సిద్దమని, అందుకు ప్రజలు కూడా సిద్ధంగా ఉండాలని కోరారు. నేను అధికార పార్టీ ఎమ్మెల్యేనైనా సరే ప్రజలకు మాత్రం అన్యాయం జరగనివనన్నారు. నేను లాలూచీపడి సిఎం దగ్గరకు వెళ్లి పదవి ఇస్తుంటే చప్పుడు చేయకుండా కూర్చోనని, నాకు ఈ ప్రాంత ప్రజలే ముఖ్యమని సిఎంకు చెబుతానని చెప్పారు. భూమికి, రైతుకు మధ్య భావోద్వేగ అనుబంధం ఉంటుందని, అది వి డదీయలేనిదని, భూమి అంటే వ్యవసాయం ఒక్కటే కాదని అది స్టేటస్ అని అన్నారు. ట్రిపుల్ ఆర్‌లో మునుగోడు ప్రజలే ఎక్కువ భూమిని కోల్పోతున్నారని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని, అవసరమైతే కేంద్ర మంత్రులను కలుస్తానని చెప్పారు. మీకు న్యాయం జరిగే వరకు మీతో కలిసి పోరాడుతానని రైతులకు భరోసా ఇచ్చారు.



# ‘బందీ ఒప్పందం’పై హమాస్‌కు ట్రంప్ తుది హెచ్చరిక

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా హమాస్‌కు తుది హెచ్చరిక జారీ చేశారు. గాజా నుండి బందీలను విడుదల చేయడానికి ఉద్దేశించిన ఒప్పందాన్ని అంగీకరించాలని ట్రంప్ పాలస్తీనా మిలిటెంట్ గ్రూపు హమాస్‌ను కోరారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సెప్టెంబర్ ఏడున ‘ఇజ్రాయెల్ ప్రజలు నా నిబంధనలను అంగీకరించారు. హమాస్ కూడా అంగీకరించాల్సిన సమయం ఆసన్నమైంది’ అని తన ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫామ్ పోస్ట్‌లో రాశారు. ‘ఒప్పందాన్ని అంగీకరించకపోతే వచ్చే పరిణామాల గురించి ఇప్పటికే హమాస్‌ను హెచ్చరించాను. ఇది నా తుది హెచ్చరిక, మరొకటి ఉండదు’ అని ట్రంప్ పేర్కొన్నారు. ఇదేవిధంగా విలేకరులతో మాట్లాడిన ఆయన గాజా ఒప్పందానికి రోజులు దగ్గరపడ్డాయన్నారు. ‘గాజాపై మనం త్వరలోనే ఒక ఒప్పందం కుదుర్చుకోబోతున్నాం. బందీల తిరిగి తెచ్చుకుంటామని ఆశిస్తున్నాను. గాజా యుద్ధం మేము పరిష్కరించాలనుకుంటున్న పెద్ద సమస్య’ అని ట్రంప్ అన్నారు. గాజాలో మిగిలిన బందీల గురించి ట్రంప్ మాట్లాడుతూ యుద్ధం 23వ నెలలోకి అడుగుపెడుతున్నందున అక్కడ మిగిలిన బందీల సంఖ్య 20 కంటే తక్కువగా ఉండవచ్చన్నారు. వారిలో చాలామంది చనిపోయి ఉండవచ్చన్నారు. కాగా ఈ ఒప్పందం ప్రకారం హమాస్ దగ్గర మిగిలిన 48 మంది బందీలను ఇజ్రాయెల్ జైలులో ఉన్న వేలాది మంది పాలస్తీనా ఖైదీలకు బదులుగా కాల్పుల విరమణ మొదటి రోజునే విడుదల చేయాలి. కాల్పుల విరమణ సమయంలో యుద్ధాన్ని ముగించడానికి చర్చలు జరపాలి. కాగా ట్రంప్ ప్రతిపాదనను ఇజ్రాయెల్ పరిశీలిస్తోందని ఆ దేశ విదేశాంగ మంత్రి గిడియాన్ సర్ అ?న్నారు. హమాస్ బందీలను విడుదల చేసి, ఆయుధాలను వదిలివేస్తే గాజాలో యుద్ధం ముగించవచ్చన్నారు.

# ఆకాశంలో బ్లడ్‌మూన్

ఈ చంద్ర పరిణామం కన్పించింది. చంద్రుడు 82 నిమిషాల పాటు పూర్తిగా భూమి నీడలో ఉండే క్రమంలో చంద్రమండల వెలుపలి ఎరుపు పొరలు బ్లడ్‌మూన్‌కు ప్రతీకలు అయ్యాయి. ఈ గ్రహణం భారత్‌లోని అన్ని ప్రాంతాల్లోనూ నెలకొంది. అయితే మబ్బులు పట్టిన దశలో చంద్రుడి గ్రహణ దృశ్యాలను మామూలు కంటితో చూడలేకపోయారు.

## రిజర్వేషన్లకు చట్టబద్ధత తర్వాతే ఎన్నికలకు

విద్య, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి ప్రభుత్వం చిత్తశు ద్ధితో అసెంబ్లీలో బిల్లుకు ఆమోదం సాధించిందని పేర్కొన్నారు. అయితే ఆ బిల్లును గవర్నర్ కేంద్రానికి పంపితే అక్కడ చట్టం చేయడానికి సహకరించాల్సిన బండి సంజయ్, కిషన్‌రెడ్డి అడ్డు తగులుతున్నారన్నారు.

**అమలు చేసి తీరుతాం..**

‘కిషన్‌రెడ్డి, రాంచందర్‌రావులు బీసీలకు వ్యతిరేకంగా మాట్లాడితే అర్థం ఉంటుంది కానీ, బండి సంజయ్ మున్నూ రు కాపు.. అయినా దేశ్‌ముఖ్‌లా వ్యవహరిస్తున్నారు’అని మహేశ్‌గౌడ్ ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డి.. రెడ్డి అయినా బీసీల కోసం కష్టపడుతున్నారన్నారు. ధర్మపురి అర్వింద్ బీసీ ల గురించి మాట్లాడడం లేదని, ఈటల రాజేందర్ ముఖం చాటేశారని విమ ర్శించారు. బండికి పౌరుషం ఉంటే మోదీ, అమిత్‌షాలను ఒప్పించి రెండు బిల్లులు, ఒక ఆర్డినెన్స్‌కు చట్టబద్ధత ఇప్పించాలని డిమాండ్ చేశారు.

బండి సంజయ్, కిషన్‌రెడ్డిలు ఎన్నికల్లో దేవుడి పేరుతో ఓట్లడుక్కునే బిచ్చగాళ్ల ని ఆయన విమర్శించారు. ఈ సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ, ఎంపీ సురేశ్‌షెట్కార్, ఎమ్మెల్యేలు సుదర్శన్‌రెడ్డి, మదన్ మోహన్‌రావు, తోట లక్ష్మీకాంతరావు, భూపతిరెడ్డి, ఆది శ్రీని వాస్, వెడ్మ బొజ్జు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో దీనస్థితికి గురుకులాలు

గురుకుల విద్యా వ్యవస్థ దేశానికి ఆదర్శంగా నిలిస్తే, రేవంత్ రెడ్డి పాలనలో నరక కూపాలుగా మారాయని ఆరోపించారు. నాడు 294గా ఉన్న గురుకులాల సంఖ్యను 1024కి పెంచిన ఘనత కెసిఆర్‌ది అని పేర్కొన్నారు. గురుకులాల్లో లక్ష 90 వేలుగా ఉన్న విద్యార్థుల సంఖ్యను ఆరున్నర లక్షలకు పెంచి కెసిఆర్ నాణ్యమైన విద్యను అందించారని అన్నారు. విద్యపై చేసే వ్యయాన్ని క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్‌గా భావించిన కెసిఆర్ గురుకులాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. కానీ, కాంగ్రెస్ 22 నెలల పాలనలో గురుకులాల ఖ్యాతి అధఃపాతాళానికి దిగజారిందని, ఇది మీ అసమర్థత పాలనకు మరో నిదర్శనం అని వ్యాఖ్యానించారు. గురుకులాలంటే సిఎం రేవంత్‌రెడ్డికి ఎందుకు అంత చిన్న చూపు..? అని అడిగారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి గాడిదప్పిన గురుకుల విద్యా వ్యవస్థపై శ్రద్ధ వహించాలని, తక్షణమే గురుకులాల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. 2500 మంది కాంట్రాక్ట్, ఔర్ సోర్సింగ్ సిబ్బందికి పెండింగ్ జీతాలను చెల్లించాలని హరీశ్‌రావు బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు.

# వరంగల్‌లో భారీ వర్షం

వెళ్లడానికి ప్రయత్నం చేయగా బస్సు మధ్యలోనే ఆగిపోయింది దాంతో బస్సులో ఉన్న ప్రయాణికులు బయటికి వెళ్లలేని పరిస్థితులు ఉండగా ఇంతే జార్ గంజి పోలీసులకు సమాచారం అందిటంతో వారు హుటాహుటినా ఆ ప్రాంతానికి చేరుకొని ప్రయాణికులను ఛాతి వరకు నిండుకొని ఉన్న నీళ్ల నుండి తాళ్ల సహాయంతో బయటకు పంపించారు. వరంగల్ చౌరస్తాతో పాటు, హంటర్ రోడ్డు, హనుమకొండ చౌరస్తా, కాకాజీ కాలనీ రోడ్లన్నీ వర్షనీటితో మునిగిపోయాయి. హనుమకొండ, వరంగల్, కాజీపేట ట్రై సిటిలోని భారీ అంతస్తులోని సెల్లార్ల లోకి భారీగా నీరు చేయడం వల్ల సెల్లార్లో ఉన్న వాహనాలన్నీ నీట మునిగిపోయాయి. ఆదివారం కురిసిన భారీ వర్షానికి ఎలాంటి ప్రాణం నష్టం జరిగనప్పటికీ ఆస్తి నష్టం భారీ ఎత్తున జరిగినట్లు వ్యాపార వాణిజ్య వర్గాలు పేర్కొంటున్నాయి. ఇలా ఉండగా వరంగల్ ఉమ్మడి జిల్లాలోని నర్సంపేట ములుగు మహబూబాద్ జనగామ పరకాల ప్రాంతాల్లో ఉదయం మోస్తరు వర్షం కురిసింది.

# నెల్లుట్ల రమాదేవికి కాళోజీ పురస్కారం

## ఈ నెల 9న రవీంద్రభారతిలో పురస్కార ప్రదానం



హైదరాబాద్ : ప్రతిష్టాకర ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు సాహితీ పురస్కారానికి ప్రముఖ రచయిత్రి, కాలమిస్ట్ నెల్లుట్ల రమాదేవిని రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. ప్రతి ఏటా రాష్ట్ర ప్రభుత్వం కాళోజీ జయంతి సందర్భంగా అందిస్తున్న ఈ పురస్కారాన్ని 20 25వ సంవత్సరానికి నెల్లుట్ల రమాదేవిని వరించింది. కాళోజీ సాహితీ పుర స్కార గ్రహీత ఎంపిక కోసం తెలంగాణ రాష్ట్ర గీత రచయిత అందెశ్రీ అధ్యక్షతన నిపుణుల కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిటీ నెల్లుట్ల రమాదేవిని 2025వ సంవత్సరపు కాళోజీ సాహితీ పురస్కారానికి ఎంపిక చేసినట్లు ఆదివారం విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ నెల 9న సాయంత్రం రవీంద్రభారతిలో కాళోజీ జయంతి ఉత్సవాల సంద ర్భంగా తెలంగాణ భాషా దినోత్సవం వేడుకల వేదికపై ఈ పురస్కారాన్ని ఆమెకు ప్రదానం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్ సమక్షంలో ఈ కార్యక్రమం జరగనుంది. ఇలా ఉండగా ఈ పురస్కారానికి ఎంపికైన నెల్లుట్ల రమాదేవిని, అలాగే ఎంపిక చేసిన కమిటీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు.

# బిఆర్ఎస్‌లోనే ఉన్నాను..

## ఏ పార్టీ కండువా కప్పుకోలేదు: బండ్ల

హైదరాబాద్: స్పీకర్ నోటీస్‌కు సమాధానం ఇచ్చానని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి తెలిపారు. తాను బిఆర్ఎస్‌లోనే ఉన్నానని, ఇదే అంశాన్ని స్పీకర్ నోటీస్‌కు సమాధానంగా పంపానని, ముఖ్యమంత్రిని కలిసిన వివరాలు పొందుపరిచానని, తాను ఏ పార్టీ కండువా కప్పుకోలేదని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ ఎంఎల్ఎలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, కాలె యాదయ్య, సంజయ్ కుమర్, కృష్ణమోహన్, మహిపాల్‌రెడ్డి, ప్రకాష్‌గౌడ్, అరికెపూడి గాంధీ, దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరిలు కాంగ్రెస్ పార్టీలో చేరారని వారిపై అనర్హత వేటు వేయాలని ఆ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. పార్టీ ఫిరాయించిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై ఎందుకు చర్యలు తీసుకోలేదని స్పీకర్ కు సుప్రీం కోర్టు మొట్టికాయలు వేసింది. దీంతో సదరు ఎంఎల్ఎలకు స్పీకర్ నోటీసులు పంపించారు.






# ఈ నెల 9నుంచి 11వరకు అఖిల భారత జైల్ డ్యూటీ మీట్ 2025

## తెలంగాణ రాష్ట్ర జైళ్లు, సవరణ శాఖ డైరెక్టర్ జనరల్ ఐపిఎస్ డాక్టర్ సౌమ్య మిశ్రా

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- తెలంగాణ జైలు,సవరణాశాఖ ఆధ్వర్యంలో 7వ అఖిల భారత జైలు డ్యూటీ మీట్ %-% 2025 ఈ నెల సెప్టెంబర్ 9 నుండి 11 వరకు హైద్రాబాద్ లోని ఆర్బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీలో జరగనుంది. దేశంలోని 21 రాష్ట్రాలు,3 కేంద్రపాలిత ప్రాంతాల నుండి వచ్చిన 1,300 మందికి పైగా జైలు సిబ్బంది (ఇందులో 184 మంది మహిళలు) పాల్గొని 36 విభాగాల్లో తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు.వీటిలో ప్రథమ చికిత్స,వెల్ఫేర్ పథకాలు,క్విజ్,కంప్యూటర్ నైపుణ్యం వంటి వృత్తి సంబంధిత పోటీలు,అథ్లెటిక్స్, వాలీబాల్,కబడ్డీ, బాస్కెట్‌బాల్, కరాటే,క్రావ్ మాగా,సంగీతం,నృత్యం, చిత్ర లేఖనం వంటి క్రీడలు, సాంస్కృతిక పోటీలు ఉంటాయి.ఈ ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రం రెండవసారి ఆతిథ్యం ఇస్తోంది.2015లో తొలిసారి నిర్వహించగా, 2022లో అహ్మదాబాద్‌లో జరిగిన 6వ జైలు డ్యూటీ మీట్‌లో తెలంగాణ రాష్ట్రం ఓవరాల్ చాంపియన్‌షిప్ సాధించింది. ఈసారి తొలిసారిగా ఆల్ ఇండియా టెక్నో ఎక్స్‌పో,జైలు ఉత్పత్తుల ప్రదర్శన స్టాళ్లు కూడా ఏర్పాటు చేయబడ్డాయి.సన్నాహక కార్యక్రమంలో భాగంగా, తెలంగాణ జైలు సవరణాశాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా ఐపీఎస్ తెలంగాణ కాంటిజెంట్ జట్టు సభ్యులైన 84 మందికి క్రీడా కిట్లను పంపిణీ చేసి, జాతీయ స్థాయిలో క్రమశిక్షణతో ఆత్మవిశ్వాసంగా రాణించాలని ప్రోత్సహించారు.ఈ కార్య క్రమానికి సంబంధించి శాఖ,బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ & డెవలప్‌మెంట్, న్యూఢిల్లీ ,కేంద్ర హోంమంత్రిత్వ శాఖతో సమన్వయం చేసుకుంటూ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.9వ తేదీ మంగళవారం ఉదయం 9:30 గంటలకు హిమాయత్ సాగర్ లోని పోలీస్ అకాడమిలో రాష్ట్ర గవర్నర్ జిష్టుదేవ్ వర్మ ముఖ్యఅతిథిగా పాల్గొని జైలు డ్యూటీ మీట్ ను ప్రారంభి స్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామక్రిష్ణారావు ఐఏఎస్, రాష్ట్ర హోంశాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రవి గుప్తా ఐపిఎస్, రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ ఐపిఎస్ తదితరులు పాల్గొంటారని తెలిపారు.



## ఘనంగా ముగిసిన రుద్రారం సిద్ధి గణపతి వార్షిక బ్రహ్మోత్సవాలు

### రథోత్సవాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు : ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని రుద్రారం గ్రామంలో గల శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవాలయంలో వినాయక చవితిని పురస్కరించుకొని నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్సవాల ముగింపు కార్యక్రమానికి పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, రథోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ హరిప్రసాద్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, పిఎసిఎస్ అధ్యక్షులు పాండు, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజు, ఆలయ మాజీ చైర్మన్ నరసింహారెడ్డి, ఈవో లావణ్య , ఆలయ కమిటీ డైరెక్టర్లు, అర్చకులు సిబ్బంది, గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రుద్రారం శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవస్థానంలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

### రథోత్సవాన్ని ప్రారంభించిన కాట శ్రీనివాస్ గౌడ్



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో రుద్రారం శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవస్థానంలో వినాయక చవితి వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్ ఆలయ ప్రాంగణంలో భక్తుల కోలాహలం నడుమ రథోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించి, స్వామివారినీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి పాలకమండలి సభ్యులు, ఘన స్వాగతం తెలిపి సన్మానించారు వాడు మాట్లాడుతూ ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి పటాన్చెరువు నియోజకవర్గ ప్రజలు భక్తులు రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ఆ సిద్ధి గణనాథుని ఆశీర్వాదం ప్రజల పైన ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్దలు భక్తులు పాలకమండలి సభ్యులు తాజా మాజీ సర్పంచులు ఎంపీటీసీలు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్ఫేర్ అసోసియేషన్ రూ.2,54,000 లడ్డును వేలం పాటలో దక్కించుకున్న గౌతమ్ రెడ్డి



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 7(వాయిస్ టుడే) : కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ పరిధిలో కేపీ హెచ్ బి 15 వ ఫేస్ లో వెల్ఫేర్ అసోసియేషన్ సర్వ గణపతి నవరాత్రులు పూజలందుకొని లడ్డును వేలం పాటలో రూ.2,54,000 రెండు లక్షల యాభై నాలుగు వేలకు నెక్స్ట్ జెన్ లర్నింగ్ మరియు కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత గౌతమ్ రెడ్డి కైవసం చేసుకున్నారు.



## రుద్రారంలో ఘనంగా సిద్ధి గణపతి రథోత్సవం బ్రహ్మోత్సవాలు, జాతర

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్‌చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో రుద్రారంలో ఉన్న శ్రీ సిద్ధి గణపతి, గణేష్ గడ్డ దేవస్థానాల్లో వినాయక చవితి సందర్భంగా నిర్వహించిన వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా ముగిశాయి. ఈ వేడుకలకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి, గణనాథుని ఆశీస్సులు అందుకున్నారు. ముగింపు రోజున జరిగిన జాతర ఉత్సవంలో టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి గణనాథుని దర్శించుకుని,పల్లకి సేవలో పాల్గొన్నారు.రథోత్సవాలను పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మరియు పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరికీ గణనాథుని ఆశీస్సులు లభించాలని కోరారు..

### అనంతరం ఆలయ ప్రాంగణంలో లడ్డు వేలంలో రికార్డు ధరలు

బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా జరిగిన లడ్డు వేలం పాటలో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. నాగులపల్లికి చెందిన సాయి చరణ్ గౌడ్ మొదటి లడ్డును రూ. 7 లక్షలకు దక్కించుకున్నారు. అలాగే,వరుణ్ అనే భక్తుడు రెండవ లడ్డును రూ. 3.లక్షల 40 వేలకు, మూడవ లడ్డును రుద్రారం గ్రామానికి చెందిన చిలుక రాము రూ. 2.లక్షల 50 వేలకు సొంతం చేసుకున్నారు. వేలంలో లడ్డును దక్కించుకున్న వారు మాట్లాడుతూ, గణనాథుని లడ్డును పొందడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ లడ్డు వేలం పాట ద్వారా వచ్చిన మొత్తాన్ని ఆలయ అభివృద్ధికి వినియోగిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

ఈ జాతర మహోత్సవంలో పాల్గొన్న ఆలయ కమిటీ చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి,పాలకవర్గ కమిటీ సభ్యులు, పిఎసిఎస్ చైర్మన్ బి పాండు, మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి వార్డు సభ్యులు మాజీ ఎంపిటిసి రాజు, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ నర్సింహారెడ్డి మరియు కమిటీ సభ్యులు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పొట్లచెరు ప్రభు,సుధాకర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు పుర ప్రముఖులు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు గ్రామ నాయకులు కురుమవెంకన్న, మాధవరెడ్డి,నర్సింహారెడ్డి,సందీప్ గౌడ్, లక్ష్మారెడ్డి,గ్రామ పెద్దలు ప్రజలు భక్తులు మహిళలు వివిధ గ్రామాల కళాకారులు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## లక్షా ఎనిమిది వేల రూపాయలు పలికిన బజరంగ్ లడ్డు

నాచారం, సెప్టెంబర్07(వాయిస్ టుడే):నాచారం రాఘవేంద్ర నగర్ లో భజరంగ్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డు ప్రసాదం వేలం పాటలలో ఎన్నడూ లేని విధంగా రికార్డ్ స్థాయిలో పలికింది. శనివారం రాత్రి వినాయకుడి నిమజ్జనం కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకుడి లడ్డు ప్రసాదాన్ని వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో కాలనీ కి చెందిన పలువురు పోటీ పడ్డారు. రాజు అతని స్నేహితుడు సైదులు లు వేలం పాటలలో లడ్డును లక్షా 8వేలకు దక్కించుకున్నారు. లక్కీ డ్రా ద్వారా రాఘవేంద్ర నగర్ కు చెందిన ప్రశాంత్ కు లడ్డు లభించింది. స్వామివారి లడ్డు ప్రసాదం లభించడం అదృష్టంగా భావిస్తున్నట్లు రాజు, సైదులు , ప్రశాంత్ లు సంతోషం వ్యక్తం చేశారు.




## తెలంగాణలో అస్మిత వెయిట్‌లిఫ్టింగ్ లీగ్ 2025-26 ఘనంగా ప్రారంభం

నాచారం సెప్టెంబర్07(వాయిస్ టుడే):కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వశాఖ, మరియు ఇండియన్ వెయిట్‌లిఫ్టింగ్ ఫెడరేషన్ సహకారంతో, తెలంగాణ వెయిట్‌లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అస్మిత వెయిట్‌లిఫ్టింగ్ లీగ్ 2025-26 లలాపేట్ ప్రొఫెసర్ జయశంకర్ ఇండోర్ స్టేడియం వెయిట్‌లిఫ్టింగ్ హాల్‌లో ఘనంగా ప్రారంభమైంది తెలంగాణ వెయిట్‌లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షురాలు మరియు ఇండియన్ వెయిట్‌లిఫ్టింగ్ ఫెడరేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యురాలు శ్రుతీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ "ఖేలో ఇండియా %-% అస్మిత కార్యక్రమం కింద నిర్వహిస్తున్న ఈ లీగ్ ప్రత్యేకించి పూర్తిగా మహిళలకు మాత్రమే అన్నారు. యువ, జూనియర్, సీనియర్ విభాగాల్లో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి వచ్చిన 80 మంది యువతులు పాల్గొన్నారని, ఈ లీగ్‌లో అర్హత సాధించిన ఆటగాళ్లు త్వరలో బెంగళూరులో జరగబోయే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవుతారన్నారు. ఈ లీగ్ తెలంగాణలో మహిళల వెయిట్‌లిఫ్టింగ్‌కు మైలురాయి అని, ఇది దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడమే కాకుండా, యువ క్రీడాకారిణులకు జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపునిస్తుంది అన్నారు.

తెలంగాణ వెయిట్‌లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ వెంకట రమణ పుసపాల మాట్లాడుతూ "రాష్ట్రంలో వెయిట్‌లిఫ్టింగ్ వ్యవస్థను బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నామని అన్నారు. అస్మిత ద్వారా తెలంగాణకు ప్రాతినిధ్యం వహించే మహిళా లిఫ్టర్లకు స్పష్టమైన మార్గాన్ని సృష్టించి, భారతదేశానికి ప్రపంచ వేదికపై గౌరవాన్ని తీసుకురావడమే లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ హైకోర్టు సీనియర్ అడ్వకేట్ తిరుపతయ్య అతిథిగా పాల్గొని విజేతలకు పతకాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## గ్రామ సుఖశాంతులకై పాదయాత్రగా ద్వారా గ్రామ అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు

వాయిస్ టుడే న్యూస్ పటాన్చెరు : ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని రుద్రారం శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవస్థానం వరకు పాదయాత్రగా విచ్చేసిన అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు అనంతరం మాట్లాడుతూ వినాయక చవితి నవరాత్రులు పురస్కరించుకొని రుద్రారం గ్రామ ప్రజలు సుఖశాంతులతో అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ఆ సిద్ధి గణనాథుని ఆశీర్వాదం రుద్రారం గ్రామ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని గ్రామ అంబేద్కర్ కాలనీ నుండి శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవస్థానం వరకు పాదయాత్రగా తరలి వెళ్లడం జరిగింది అనంతరం సిద్ధి గణనాథుని ప్రత్యేక పూజలు పాల్గొని స్వామివారి ఆశీర్వాదం ప్రజల పైన ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు కామిగళ్ల రాజేష్, ముక్క గళ్ళ సాయి కుమార్, కాసాల శ్రీను, మధు కానుగళ్ళ రాజేష్ నేరుడు సతీష్ కుమార్ నిరుడు కృప వరుణ్, వినయ్, నాని, శ్రీకాంత్, చిట్టి, రాజు,అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు కాలినివాసులు మరియు మిత్రబృందం పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రుల సందర్భంగా వేలం పాటలో లడ్డును తగ్గించుకున్న ముస్లిం సోదరుడు

కూకట్ పల్లి, సెప్టెంబర్ 7(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన కులమతాలకు అతీతంగా యూత్ అసోసియేషన్ నవరాత్రుల గణపతి లడ్డును స్థానిక ముస్లిం సోదరుడు రూ.90000 తొంభై వేల రూపాయలకు వై ఎన్ ఫాస్టుఫుడ్ సెంటర్ యజమాని నవాజ్ వేలం పాటలో దక్కించుకొన్నాడు.



## ఈ నెల 15న కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ విజయోత్సవ సభను విజయవంతం చేయాలి

### టిపిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ మరియు కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 7(వాయిస్ టుడే): కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 15న బీసీ డిక్లరేషన్ విజయోత్సవ సభ కామారెడ్డిలో నిర్వహించనుంది .ఈ సమావేశ స్థలి పరిశీలన కోసం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఆదివారం హైదరాబాద్ నుంచి తరలివెళ్లారు.టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండ సురేఖ, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మరియు టిపిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ మరియు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ స్థానిక ఎమ్మెల్యేలు తదితరులు ముందుగా స్థానికంగా సమావేశమై ఏర్పాట్లపై చర్చించారు. అనంతరం సభా స్థలాన్ని పరిశీలించారు.తెలంగాణ రాష్ట్రంలోని బీసీల అభివృద్ధి లక్ష్యంగా చేసుకుని 42 శాతం రిజర్వేషన్ కల్పించిన కాంగ్రెస్ పార్టీ దీనిపై వారిలో అవగాహన పెంచేందుకు వారి మద్దతును పెద్ద ఎత్తున పొందేందుకు ఈ సభ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, శ్రీనివాస్ గుప్తా, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## వస్తు సేవల పన్ను (జీఎస్టీ) తగ్గించడం కేంద్ర ప్రభుత్వ సాహసోపేత నిర్ణయం చారిత్రాత్మక నిర్ణయం

చేవెళ్ల, సెప్టెంబర్ 7(వాయిస్ టుడే)కేంద్ర ప్రభుత్వం వస్తు సేవలపై పన్ను తగ్గించి సాహసోపేతమైన నిర్ణయం తీసుకుందని బీజేపీ మండల అధ్యక్షురాలు లీలావతి భయానంద్, మున్సిపాల్టీ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించినందుకు శంకర్‌పల్లి ప్రధాన చౌరస్తాలో ఆదివారం నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోదీ నాయకత్వంలో పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని తెలిపారు. వస్తు సేవల పన్ను వల్ల కొన్ని రంగాల పై భారం పడిందని, వాటన్నిటినీ అధ్యయనం చేసిన కేంద్ర ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాములు గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు వాసుదేవ్ కన్నా, పండిత్ రావు, దండు రామ్మోహన్, నర్సింలు, ప్రవీణ్ కుమార్, వెంకటేష్, శ్రీకాంత్ రెడ్డి, కుమార స్వామి ఉన్నారు.



## "దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే నిర్మితమవుతుంది"

వాయిస్ టుడే తొర్రూర్ సెప్టెంబర్ 7 : భారత రత్న డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జయంతిని పురస్కరించుకొని తొర్రూరు డివిజన్ కేంద్రంలోని నితిన్ భవన్ నందు తొర్రూరు మండల విద్యా శాఖ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి మహంకాళి బుచ్చయ్య అధ్యక్షత వహించగా, వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవీంద్ర ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. నేటి బాలలే భావి భారత పౌరులని, భావి భారత నిర్మాణం తరగతి గదుల్లోనే ఉపాధ్యాయుల మార్గ నిర్దేశనంలో జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయ వృత్తి నుండి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన సర్వేపల్లి రాధాకృష్ణన్ స్ఫూర్తితో విద్యార్థులందరు ఉన్నత స్థానాలకు ఎదిగేలా కృషి చేద్దామని ఆభిలాషించారు.ఈ సందర్భంగా ఎంపిక చేయబడిన 24 మంది ఉపాధ్యాయులను శాలువా, పూలదండ, ప్రశంసా పత్రం, మెమెంటో తో అతిధుల చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. సన్మాన గ్రహీతల సహచర ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రుల రాకతో కార్యక్రమం ఆద్యంతం సందడిగా, సంబురంగా సాగింది. మండల విద్యాశాఖచే నిర్వహించిన అధికారిక గురుపూజోత్స కార్యక్రమం అనంతరం, హాజరైన 135 మంది ఉపాధ్యాయులను వందేమాతరం ఫౌండేషన్ పక్షాన రవీందర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జెల్ల లక్ష్మీనారాయణ, పోగు శ్రీనుబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మ వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు మిర్యాల సతీష్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కొరివి సుధాకరాచారి, మండలంలోని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు . వెంకటేశ్వర్ రావు,.ప్రభాకర్, కొలుపుల వీరన్న,ఉపాధ్యాయ సంఘాల మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు -విప్లవ్ రెడ్డి, ముత్తిలింగం, నాగమల్లయ్య, రఫీ , జనార్ధన్, కొలుపుల శ్రీనివాస్, చంద్రమౌళి, శ్రీనివాసులు , తిరుమలేష్, బొమ్మెర కృష్ణ , రమేష్, అరుణ్ కుమార్ , తాటికాయల సురేందర్ లు, ఉపాధ్యాయులు, దర్గయ్య, రాకేష్ కుమార్, కుమార స్వామి, రంజాన్, సిబ్బంది మల్లేశం, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.





# డిప్యూటీ డైరెక్టర్‌గా పదోన్నతి పొందిన సుంకరి నరహరి రావుకు ఘన సన్మానం

### మున్నూరుకాపులు అన్ని రంగాలలో రాణించాలని పలువురు వక్తల ప్రసంగాలు

హైదరాబాద్ బీ సెప్టెంబర్ 7(వాయిస్ టుడే): సమాజ అభివృద్ధి ద్వారా కులాభివృద్ధి సాధ్యమవుతుందని సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ సుంకరి నరహరి రావు పేర్కొన్నారు. ఈ మేరకు కాచిగూడ మున్నూరుకాపు భవన్ లోని తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ రాష్ట్ర కార్యాలయంలో ఆయనను ఘనంగా సన్మానం చేశారు.


ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులసేవతో పాటు సమాజసేవకు కృషి చేయాలని, కుల సంఘాలు అభివృద్ధి చెందితే రాష్ట్రం, దేశం అభివృద్ధి పదంలో పయనిస్తుందని అన్నారు. అనంతరం మహాసభ అధ్యక్షుడు, నాయవాది మణికొండ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, సర్వేయర్‌గా తన కెరీర్ ను ప్రారంభించి, డిప్యూటీ డైరెక్టర్ స్థాయికి అంచలంచలుగా ఎదిగిన సుంకరి నరహరి రావు కృషిని అభినందించారు. బిజెపి సీనియర్ నాయకులు బుక్క వేణుగోపాల్ మాట్లాడుతూ పేదవారిని ఆదుకునే గొప్ప మనసున్న అధికారి మున్నూరుకాపులలో ఉండటం గర్వకారణం అన్నారు. కుల సంఘాల నాయకులు ఐక్యంగా ఉంటే, మున్నూరుకాపులు అన్ని రంగాలలో ముందుంటారన్నారు. మహాసభ ఉపాధ్యక్షులు, అడ్వకేట్, కొండూరు వినోద్ కుమార్ మాట్లాడుతూ, సుంకరి నరహరి రావు నిబద్ధత గల అధికారి అని, ప్రభుత్వ అధికారిగా తన విధులను విజయవంతంగా నిర్వహిస్తూ, కుల సేవలో కూడా తనవంతు పాత్ర పోషించడానికి ముందుకు వచ్చిన మహానుభావుడని కొనియాడారు. అదేవిధంగా అపెక్స్ కమిటీ కన్వీనర్ మీసాల చంద్రయ్య మాట్లాడుతూ నరహరి రావు మున్నూరుకాపులకు తన వంతు సహకారం అందించడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉంటారని తెలిపారు. మాతృసంస్థ మున్నూరుకాపు మహాసభకు నేడు కూడా గ్రామాలు, జిల్లాలలో మంచి ఆదరణ ఉందన్నారు, కానీ గత దశాబ్దం కాలం నుండి మహాసభ నాయకులు జిల్లాలలో పర్యటించకపోవడం పట్ల విచారాన్ని వ్యక్తపరిచారు, దాని ఫలితమే ఈరోజు కొందరు తమ స్వార్థంతో,రాజకీయ లబ్ధి కోసం మహాసభకు వ్యతిరేకంగా పోటీ సంఘాలను ఏర్పాటు చేసారని ఆవేదనను వ్యక్తపరిచారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏనుగుల సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం లోని వివిధ శాఖలలో ఉన్నత పదవులలో ఉన్న మున్నూరుకాపు అధికారుల సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో పాతనగర మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు పల్లె శ్రావణ్ కుమార్, టిపిసిసి బీసీ సెల్ ఉపాధ్యక్షులు కట్టెల సుభాష్, మహాసభ మీడియా కమిటీ కన్వీనర్ కంచుకట్ల ప్రకాష్, సీనియర్ జర్నలిస్ట్ చిలుకూరి హరిప్రసాద్, రాష్ట్ర మహాసభ ముఖ్య న్యాయకులు గడేకర్ల సత్యనారాయణ, కట్టెల సుభాష్, తిరుపతి శ్రీనివాస్, కందికట్ల భాస్కర్, హజారి రామ్మోహన్, చెలిమెల రమేష్, శ్రవణ్, వరాగతం నాగరాజు, గూడెపు ప్రవీణ్, సప్పిడి, మాణిక్ ప్రభు, రామారావు, న్యాయవాదులు గోపిశెట్టి నరేందర్, రాకం మహేందర్, గడ్డమీది రఘురాం, సల్లా వినోద్, మంగు ఆనంద్, పొన్నాల సుదర్శన్, నవ్వా రాజు, ఉదయ్, ఆకుల మల్లేశ, పాతనగర మున్నూరుకాపు సంఘం నాయకులు మడిగల భాస్కర్, చుక్క అశోక్ కుమార్, సుంకరి వేణు, మామిడి రామకృష్ణ, కావేటి గోవింద్ రాజ్, అల్లం భాను, కాటికె శ్రీధర్, మారిశెట్టి సునిల్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సత్కారం



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 7(వాయిస్ టుడే) : సమాజంలోని ప్రతి వ్యక్తిని తీర్చిదిద్దే వృత్తి ఉపాధ్యాయ వృత్తే నని, అలాంటి ఉపాధ్యాయులను సత్కరించడం తమకు దక్కిన అపూర్వ గౌరవమని లయన్స్ క్లబ్ 320 బి డిస్టిక్ గవర్నర్ లయన్ సెల్వ సాయిరాం రాజు అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్క రించుకొని లయన్స్ క్లబ్ సభ్యులుగా ఉన్న 25 మంది ఉపాధ్యాయులను లయన్స్ భవన్ లో జరిగిన కార్య క్రమంలో సత్కరించారు. ఈ సందర్భంగా వారికి మెమెంటోలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మారుతున్న తల్లిదండ్రుల ధోరణిలు ఆందోళనకు గురిచేస్తున్నాయన్నారు. గతంలో విద్యార్థులను అన్ని విధాలుగా తీర్చిదిద్దేందుకు అవసరమైతే దండించేవారని తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కానీ నేడు పిల్లలను ఏమాత్రం దండించిన తల్లిదండ్రులు ఉపాధ్యాయులపై ఆగ్రహాన్ని వ్యక్తం చేయడం ఆందోళన కలిగించే విషయం అన్నారు. విద్యార్థులను సన్మార్గంలో నడిపించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్న విషయాన్ని అందరూ గుర్తిస్తే మంచిదని హితవు పలికారు. లయన్ దీపక్ బట్టాచార్య మాట్లాడుతూ గురువుల స్థానం ఎప్పుడు దేవుడి కంటే మొదటి స్థానం ఉంటుందని అభిప్రాయపడ్డారు. డిస్టిక్ కౌన్సిల్ లయన్ వినోద్ జాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ లయన్స్ క్లబ్ ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఏ ఎస్ రావు నగర్, కాప్రా డివిజన్లో గణేష్ నవరాత్రి నిమజ్జనంలో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- గణేష్ నవ రాత్రుల సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం ఏ ఎస్ రావు నగర్, కాప్రా డివిజన్లో, కమలా నగర్, జమ్మిగడ్డ కొత్త శ్రీనివాస్ నగర్, కప్రా సాయి బాబా నగర్, నాయక్ నగర్ బంజారా కాలనీ, హై టెన్షన్ లైన్ లో ఏర్పాటు చేసినా గణనాధులను ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..విఘ్నాలను తొలగించే ఆ విఘ్నేశ్వరుడీ ఆశీస్సులతో ఉప్పల్ నియోజకవర్గం ప్రజలందరూ ఆయుర్ ఆరోగ్యాలు,సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వారు కోరుకున్నట్లు తెలపడం జరిగింది.

ఏ ఎస్ రావు నగర్ డివిజన్‌లో కమలా నగర్ శ్రీసాయి ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్, శరత్, రవి, అరవింద్, సాయి, సూరి, శివ, వినయ్, ప్రమోద్, వేణు ఏర్పాటు చేసిన వినాయక మండపం జమ్మిగూడ సాకేత్ దగ్గర, భాష్యం స్కూల్ త్రిశూల్ యూత్ అసోసియేషన్,కాప్రా సాయి బాబా నగర్ సిద్ధి వినాయక్ యువజన సంఘం పాండు ముధిరాజ్, శివ గౌడ్, విజయ్ ముధిరాజ్,నాయక్ నగర్ బంజారా కాలనీ కాప్రా, మహఖల్ యువజన సంఘం:- చరణ్ నాయక్, వెంకటేష్ నాయక్, ఓంకార్, రాజు, శేఖర్, చింతో,సుమన్, రాహుల్ నాయక్పోతు రాజు, రాహుల్, బిచ్చాలు, తులసి, విజయ్, లాచి (ఎస్ టి)సెయింట్ లంబాడి సంఘం, పార్వతి నాయక్, బద్రి,తులసి,మణి బాయి, చందర్ నాయక్, పాండు నాయక్, అంబు, లక్ష్మి, హున్నా, స్వరూప, బుజ్జి, పద్మ, సఖు, రాజు,క్రాంతి, జేతురామ్, శేఖర్, అంషు,కాప్రా సాయి బాబా లో యూత్ సొసైవల్ వెల్ఫేరెస్ట్ అసోసియేషన్ %ం%. జగదీష్, %ఎ%. మధు, నాని, సంతోషం, వినోద్, హరి, సాయి, శ్రవణ్, నవీన్, శ్రీకాంత్, శివ, జైపోయి, రషీద్, సుమంత్, మహేష్, కళ్యాణ్, మనోజ్, యోగి, సంతోషం, నాగేంద్ర, జెగడీస్, కార్తీక్, సుమంత్, సాయి, సన్నీ, దేవీష్,కాప్రా హై టెన్షన్ లైన్ లియో యూత్ అసోసియేషన్ :-మనోజ్, పవన్, వేణు, అశోక్, రాజు, చంద్రశేఖర్, రఘు, షఫీ, నరేష్, సందీప్, ఉజ్వల్, శ్రీకాంత్, హేమంత్, శశి, నీరజ్,కాప్రా, ఏ ఎస్ రావు నగర్ డివిజన్ లో ఏర్పాటు చేసిన మండపాలని సందర్శించి ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఈ కార్యక్రమం లో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి, కొత్త అంజిరెడ్డి ,కాశెట్టి ప్రసాద్, నాగ శేషు,మేడ్చల్ మల్కాజిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్,అల్లూరయ్య,కాసుల సతీష్ గౌడ్,పెద్ది నాగరాజ్,పెద్ది శ్రీను,భూపాల్ రెడ్డి, అజీజ్, లింగం, మల్లా రెడ్డి,కోబారి నాగరాజ్, సంతోష్ చారి,శ్రీధర్ రెడ్డి, శ్రీహరి, సత్యనారాయణ, బాల్, రాకేష్, హరి, ప్రదీప్, అహ్మద్, రియాజ్,శ్రీకాంత్, రామ్ చందర్, మరియు వినాయక మండప సభ్యులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
సోమవారం, 8 సెప్టెంబరు 2025

# ఘనంగా మేరీమాత జన్మదిన వేడుకలు

**మేరీమాత జీవితం విశ్వాసానికి త్యాగానికి ప్రతీక**

**విచారణ గురువు ఫాదర్ సాగర్ రాజు**



హుజూర్‌నగర్ సెప్టెంబర్ 07 (వాయిస్ టుడే ప్రతినిధి): మేరీ మాత జననం సమస్త మానవాళి కృప,స్వచ్ఛత,ఆశకు చిహ్నంగా నడుస్తుందని,క్రీస్తుని ప్రపంచంలోకి తీసుకురావడానికి ఆమె జీవితం త్యాగానికి విశ్వాసానికి ప్రత్యేకగా నిలుస్తుందని, విచారణ గురువులు ఫాదర్ వేముల సాగర్ రాజు తెలిపారు. ఆదివారం హుజూర్ నగర్ పట్టణంలోని సెయింట్ జోసెఫ్ చర్చిలో మేరీ మాత జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.క్యాథలిక్ విశ్వాసులు కొవ్వొత్తులతో, పూలమాలతో మేరీమాత స్వరూపాన్ని ఆరాధించారు.ఈ సందర్భంగా ఫాదర్ సాగర్ రాజు మేరీ మాత జనన వృత్తాంతాన్ని గురించి తెలియజేస్తూ లోక రక్షకుడు క్రీస్తు తల్లిగా,అందరి ఆధ్యాత్మిక తల్లిగా అత్యంత పవిత్రమైనదిగా జన్మించిందని అన్నారు.పాపపు చీకటి నీడలో ఉన్న ప్రపంచం మేరీమాత రాకతో వెలుగును చూసిందని తెలిపారు.సమస్త మానవాళి పాపాలను క్షమించే క్రీస్తు తల్లిగా యావత్ ప్రపంచానికి లోకమాతగా నిలిచిందని పేర్కొన్నారు.తదనంతరం దివ్య పూజా బలి సమర్పణ గావించి,దివ్య సప్రసాదాన్ని భక్తులకు అందించారు.ఈ కార్యక్రమంలో సిస్టర్స్ అనిత,సుందరి,పుష్ప,బాల సుందరమ్మ అధిక సంఖ్యలో క్యాథలిక్ విశ్వాసులు పాల్గొన్నారు.



## మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలిగా శానం నిర్మల

**మహిళ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా చింత చంద్రావతి**



వాయిస్ టుడే ములుగు జిల్లా బ్యూరో సెప్టెంబర్ 07: మంగపేట మండల నూతన మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలిగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యలయం లో జిల్లా మహిళా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి ఆధ్వర్యంలో, ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి ఏటునాగారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు గీకురు భాగ్య , జిల్లా ఉపాధ్యక్షురాలు కటుకూరి రాధిక సమక్షంలో కాంగ్రెస్ మండల మహిళా నూతన అధ్యక్షురాలుగా శానం నిర్మల, ప్రధాన కార్యదర్శిగా చింత చంద్రవతిని ఎన్నుకొన్నారు. ఈ సందర్బంగా నూతనంగా ఎన్నికైన శానం నిర్మల మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం మహిళలకు వరంలాంటిందని, పేదలకు సన్న బియ్యం,మహిళల సాధికారత కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. త్వరలో మిగిలిన గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేస్తుందని, దశలవారీగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తుందని తెలిపారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని శానం నిర్మల అన్నారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షుడు జయరాం రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధిఅయ్యోరి యానయ్య, వర్కింగ్ ప్రసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు , ప్రచార కమిటీ చైర్మన్ పూజ సురేందర్ బాబు ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధంశెట్టి వైకుంఠం, గుట్ట చైర్మన్ ఎర్రంగారి సురేష్, చింత పున్నారావు,బీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది నరసింహారావు మైనార్టీ సెల్ అధ్యక్షులు ఇద్దైతుల్లా, కిసాన్ సెల్ అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు,బ్లాక్ కాంగ్రెస్ ధూళిపాల బాలకృష్ణ, డైరెక్టర్ కొమరం బాలయ్య,కొమరం సారయ్య, యూత్ కాంగ్రెస్ ఎడ్ల నరేష్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, మహిళలు పాల్గొన్నారు.

## విశ్వకర్మ స్ఫూర్తి లెజెండరీ జాతీయ పురస్కారంకు ఎంపికైన చేపూరి నరసింహచారి



హుజూర్ నగర్, సెప్టెంబర్ 07 (వాయిస్ టుడే ప్రతినిధి): శ్రీ విరాట్ విశ్వకర్మ విజ్ఞాన ఆధునిక ధార్మిక కళాపరిషత్ జాతీయ సాహితీ సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ మరియు తెలుగు ఇండియన్ కల్చరల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో 17 సెప్టెంబర్ 2025 విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రంగాల్లో కృషి చేసిన వారిని గుర్తించి ప్రతి సంవత్సరం విశ్వకర్మ జాతీయ పురస్కారాల కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది ఈ సంవత్సరానికి గాను తెలంగాణ సూర్యపేట జిల్లా హుజూర్నగర్ కు చెందిన బ్రహ్మశ్రీ చేపూరి నరసింహ చారికి విశ్వకర్మ స్ఫూర్తి లేజండరి జాతీయ పురస్కారానికి ఎంపిక చేయడం జరిగినదని కార్యనిర్వహణ కమిటీ అధ్యక్షులు బ్రహ్మశ్రీ డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి చైర్మన్ బ్రహ్మశ్రీ పోలోజు రాజ్ కుమార్ చార్యులు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ పురస్కారాన్ని తెలంగాణ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో తేదీ14 సెప్టెంబర్ 2025 ఆదివారం రోజున ఉదయం 10 గంటలకు వేదిక శ్రీరాజ్యలక్ష్మి కన్వెన్షన్ హాల్‌లో ముఖ్య అతిథుల చేతుల మీదుగా పురస్కారాన్ని ప్రధానం చేయనున్నట్లు చైర్మన్ పోలోజు రాజ్ కుమార్ చార్యులు తెలిపారు.



## టైక్వాండోలో బెల్టులు సాధించిన విద్యార్థులు

హుజూర్ నగర్ సెప్టెంబర్ 07 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ స్టేట్ టైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం హుజూర్ నగర్ లో నిర్వహించిన థైక్వాండో కలర్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో విద్యార్థులు వివిధ రకాల బెల్టులను సాధించారు. ఈ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ ని టైక్వాండో కోచ్ అంబేద్కర్ నిర్వహించారు.ఈ పరీక్షను నల్గొండ జిల్లా కార్యదర్శి చింత అనిల్ కుమార్ ఎగ్జామినేర్ గా వ్యవహరించారు. ఆయన ఎగ్జామ్ నిర్వహించి విద్యార్థులకు బెల్టులు ప్రధానం చేశారు. టైక్వాండో కోచ్ అంబేద్కర్ మాట్లాడుతూ టైక్వాండో క్రీడ నేర్చుకోవడం వల్ల విద్యార్థుల్లో శారీరక మానసిక, సామాజిక మరియు ఇంటలెక్చువల్ గా తయారవుతారన్నారు. పిల్లల్లో మనో ధైర్యం, జ్ఞాపకశక్తి కూడా పెరుగుతుందన్నారు.

## జర్నలిస్టు సేవలు వెలకట్టలేనివి దిశ ఉమెన్ ప్రొటెక్షన్, ఫౌండర్ వాసర్ల నాగమణి

**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా జర్నలిస్టులకు జర్నలిస్టు డే శుభాకాంక్షలు**

**జర్నలిస్ట్ డే సందర్భంగా విలేకరులకు సన్మానం**

భద్రాద్రి కొత్తగూడెం, వాయిస్ టుడే సెప్టెంబర్ 7: జర్నలిస్ట్ డే సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దిశ ఉమెన్ ప్రొటెక్షన్ & వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు వాసర్ల నాగమణి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా వివిధ మీడియా సంస్థలకు చెందిన విలేకరులను శాలువాలు కప్పి సన్మానించారు. జర్నలిస్టులు సామాజిక సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ ప్రజల కోసం అహర్నిశలు కష్టపడుతున్నారని ఆమె ప్రశంసించారు. మీడియా లేకుండా సమాజం ముందుకు సాగలేదని, ప్రజా సమస్యల పరిష్కారంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని వాసర్ల నాగమణి పేర్కొన్నారు. అంతేకాకుండా మహిళా రక్షణ, శ్రేయస్సు కోసం ఫౌండేషన్ చేపడుతున్న కార్యక్రమాలను విలేకరులు సమాజానికి చేరవేయడంలో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, మాధవి లత, బాగా లక్ష్మీ, అమీనా, స్థానిక ప్రతినిధులు, మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుని సన్మానించిన పోపా సంఘం

రాయికల్( వాయిస్ టుడే): ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ప్రకటించిన జగిత్యాల జిల్లా ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయురాలుగా రాయికల్ మండలం తా ట్లవాయి ప్రభుత్వం పాఠశాల కు చెందిన ఆడెపు సుజాతను రాయికల్ మండలం పోపా ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాయికల్ మండలం పోపా అధ్యక్షులు దాసరి రామస్వామి, ప్రధాన కార్యదర్శి సిరిపురం మహేష్, కోశాధికారి దాసరి కృష్ణ హరి, మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు, పోపా సభ్యులు గాజేంగి రాజేశం, గుట్ట సత్యనారాయణ, కటకం భూమేశ్వర్, తాటిపాముల రమేష్,కల్పన,లక్ష్మి, చంద్రకళ,స్వప్న,మహేష్,ఉష కోల రాము,సురేందర్, రాజ్ కిరణ్,రమేష్,నరేష్,మధు,మచ్చ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## అందరి కృషి వల్ల గణపతి నవరాత్రులు మరియు నిమజ్జనం బ్రహ్మాండంగా జరిగాయి

**మిలాద్ ఉన్ నబీ వేడుకలు విజయవంతం చేద్దాం**

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

కరీంనగర్, సెప్టెంబర్ 07(వాయిస్ టుడే): గణపతి నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలు బ్రహ్మాండంగా జరిగాయని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కలెక్టర్ పమేలా సత్పతి,పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం,మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్,అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాఖడే,లక్ష్మి కిరణ్,సంభంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చూసుకున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండే విధంగా పరిపాలన ఉంటుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. నిమజ్జనానికీ అన్ని ప్రాంతాలలో క్రేన్లు ఏర్పాటు చేసిన గ్రానైట్ సంస్థల యజమానులు వేణుగోపాల్ కార్వా, రాచకొండ తిరుపతి గౌడ్ లకు కూడా ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.సోమవారం జరిగే మిలాద్ ఉన్ నబీ వేడుకలు కూడా విజయవంతం చేయాలని అధికారులను నరేందర్ రెడ్డి కోరారు.ఈ సమావేశంలో సమద్ నవాబ్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,దన్న సింగ్,దండి రవీందర్, బొబ్బిలి విక్టర్,అస్థాపురం రమేష్,కుర్ర పోచయ్య,మాసుం ఖాన్, మహమ్మద్ భారీ,కిరణ్ రెడ్డి పాల్గొన్నారు.

## దీపిక హాస్పిటల్ గుర్తింపు రద్దు చెయ్యాలి

**కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్**



కరీంనగర్, సెప్టెంబర్ 07(వాయిస్ టుడే): జిల్లా కేంద్రంలోని దీపిక హాస్పిటల్ చికిత్స కోసం జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన ఓ యువతి అనారోగ్యంతో దీపిక ఆసుపత్రిలో చికిత్స కోసం జాయిన్ అయ్యింది. సరైన చికిత్సను అందించాల్సిన వైద్యుల నిర్లక్ష్యం కారణంగా అర్థరాత్రి సమయంలో ఆసుపత్రిలో పనిచేసే కాంపౌండర్ యువతికి మత్తుమందు ఇచ్చి అత్యాచారానికి చేసినట్లు మీడియా లో వార్తలు రావడం జరిగింది చికిత్స కోసం వచ్చిన యువతి అఘాయిత్యానికి గురికావడంతో దీపిక హాస్పిటల్ యాజమాన్యం పేషెంట్ల పట్ల ఎంతా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందో అర్థం అవుతుంది ఈ సంఘటనకు పాల్పడిన వ్యక్తిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అదే విధంగా దీపిక హాస్పిటల్ గుర్తింపును రద్దు చేసి నిర్లక్ష్యంగా వ్యవహరించిన హాస్పిటల్ యాజమాన్యం పైన చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలని కుల సంఘాల ఐక్యవేదిక గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.



## రాహుల్ గాంధీ సోనియా గాంధీ పై అనుచిత వ్యాఖ్యలుచేసిన వ్యక్తులపై ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 7 : కాంగ్రెస్ ఆదినేత్రి సోనియా గాంధీ పై మార్ఫింగ్ ఫోటోలు అలాగే రాహుల్ గాంధీ పై అనుచిత వ్యక్తులు చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బోయినపల్లి పోలీస్ స్టేషన్లో తెలియజేశారు. బోయినపల్లి మండలం రామన్నపేటకు చెందిన చేన్నాడి రాజిరెడ్డి, సంజీవరావు లు రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో పాటు సోనియ గాందిని మార్ఫింగ్ ఫోటోలతో అసభ్యకరంగా చూపెట్టడంతో వారిపై ఫిర్యాదు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకొమ్మని ఫిర్యాదుల పేర్కొన్నట్టు తెలిపారు.

## కమ్యూనిటీ భవనాలకు నిధుల మంజూరు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 7: మండలంలోని తడగొండ రెండు కమ్యూనిటీ భవనాలకు పది లక్షల రూపాయల నీళ్లను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ మంజూరు చేసినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి తెలిపారు. బోయినపల్లి మండలంలోని తడగొండ గ్రామ రెడ్డి సంఘానికి మరియు మాల సంఘానికి చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు డాక్టర్ శ్రీ మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు రెడ్డి సంఘానికి 5 లక్షలు మాల సంఘానికి 5లక్షలు నిధులు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం జిల్లా కలెక్టర్ కు కుల సంఘ సభ్యులు మరియు మండల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# అభిమానం చాటుకున్న వికలాంగుడు ఓదెల నరేష్

**ఇప్పటికి ఎన్నో కవితలు రాసి తనను గుర్తించి అవార్డులు అందుకున్న సందర్భంగా వికలాంగుడు ఆయనను సన్మానించారు**

**సాయి మణికంఠ మోడ్రన్ హైస్కూల్ ధర్మారం కరస్పాండెంట్ జైన సురేష్ పై కవిత రాసిన నిరుపేద వికలాంగుడు ఓదెల నరేష్**



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 7: కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్ అతనిది చాలా నిరుపేద మధ్యతరగతి కుటుంబం. అతను 2011లో ధర్మారం సాయి మణికంఠ మోడ్రన్ హై స్కూల్ లో RSS స్వయం సేవక్‌గా ధర్మారం మణికంఠ స్కూల్ కి రావడం జరిగింది ఈ స్కూల్ కరస్పాండెంట్ జైన సురేష్ కుమార్ మేనేజింగ్ డైరెక్టర్ జైన రమాదేవి ఈ వికలాంగుడిని RSSలో చాలా అభినందించారు అప్పటినుండి ఇప్పటివరకు జైన రమాదేవి సురేష్ కుమార్ తన ఫ్యామిలీ మెంబెర్ గా అభినందించారు వికలాంగుడు నరేష్ ను వికలాంగుల ఓదెల నరేష్ సురేష్ మీద ప్రేమాభిమానంతో వారి పేరు మీద కవిత రాసి అభిమానం చాటుకున్నాడు ఈ సందర్భంగా ఆదివారం వేములవాడ రాజన్న ఆలయంలో జైన సురేష్ కుమార్ జైన రమాదేవి ఇద్దరి పేరు మీద అర్చన చేయించి అనంతరం ధర్మారం లోని సాయి మణికంఠ మాడ్రన్ హైస్కూల్లో మర్యాదపూర్వకంగా కలిసి కవిత రాసిన గిఫ్ట్ ను సురేష్ అందించారు.నాకు వాళ్ళు స్వంత అమ్మ-నాన్న లెక్క భావించుకున్న వికలాంగుడు ఓదెల నరేష్ సురేష్ రమాదేవి వేములవాడ రాజేశ్వర స్వామి ఆశీర్వాదంతో సాయి మణికంఠ మోడల్ హై స్కూల్ మంచి స్థాయిలో తెలంగాణలోనే నెంబర్ వన్ స్థాయిగా ఉండాలని నరేష్ కోరుకుంటున్నట్టు తెలిపారు.

# చేతిరాత.. చరిత్ర సృష్టించేలా

**అక్షరాల అందం... ఆలోచనలకు ప్రతిబింబం.**

**ఇంగ్లీష్ చేతిరాత**

**విద్యార్థులు సెల్ ఫోన్‌లకు సెలవు పెట్టేలా ప్రయత్నం.**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వినూత్న ప్రయోగం.**



కరీంనగర్, సెప్టెంబర్ 07(వాయిస్ టుడే): ఆత్మవిశ్వాసం మెండుగా. చేతివ్రతతో చెదిరెన్ చింతల్... ఇంగ్లీష్ చేతిరాతలో నైపుణ్యం పెంపొందించేందుకు కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కొత్త కాన్సెప్ట్ విద్యార్థులు,అధికారులు,ఉద్యోగులు ఉపాధ్యాయులకు జిల్లాస్థాయి చేతి రాత పోటీలు నిర్వహణ.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యుగంలో శతాబ్దాలుగా ఎంతో విలువైనదిగా భావించిన మన చేతివ్రాతకు దాదాపుగా దూరమవుతున్నాం.ఈ రోజుల్లో మనం రాయడం దాదాపు మానేశాం. విద్యార్థులు సైతం రాయడానికి ఇబ్బంది పడుతున్నారు.లి బాల్యం నుండి బలపం పట్టే చేతులు సెల్ ఫోన్లకు బలవుతున్నాయి.పెన్సిల్, పెన్ పట్టే చేతులు మొబైల్,కంప్యూటర్ వాడటం వలన వ్రాయడం దాదాపు మరచిపోయేలా ఉన్నారు.చేతి వ్రాత వల్ల వచ్చే ప్రయోజనాలను కోల్పోతున్నారు.ప్రతిరోజు చేతితో కొన్ని పేజీలు వ్రాయడం వల్ల వయసు మళ్లిన తర్వాత వచ్చే మతిమరుపు వంటి వ్యాధులను నిరోధించడంతో సహా అనేక ప్రయోజనాలున్నాయని నిపుణులు చెబుతున్న మాట. విద్యార్థుల్లో శ్రద్ధ,క్రమశిక్షణ,సహనాన్ని చేతివ్రాత పెంపొందిస్తుంది.స్పష్టత, అర్థవంతమైన వ్యక్తీకరణకు దోహదం చేస్తుంది,విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం,వ్యక్తిత్వ వికాసం నింపుతుంది.ప్రభుత్వ పాఠశాల విద్యార్థులందరికీ ఈ ప్రయోజనాలను చేకూర్చే ఉద్దేశంతో,చేతివ్రాతకు పూర్వ వైభవాన్ని తీసుకువచ్చేందుకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శ్రీకారం చుట్టారు.ప్రైవేటు పాఠశాలల యజమానులతో ప్రభుత్వం కుదుర్చుకున్న ఎంవోయూలో భాగంగా ఇప్పటికే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టెడ్-ఎడ్, ఒలంపియాడ్,స్పెల్ -బి వంటి పోటీ పరీక్షలతో పాటు అనేక క్రీడా పోటీల్లో శిక్షణ ఇప్పించారు.ఈ తరహాలోనే కరీంనగర్ లోని పారమిత విద్యాసంస్థ సహకారంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు చేతి వ్రాత పోటీలను నిర్వహించాలని నిర్ణయించారు. 20.08.2025న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠశాల స్థాయి చేతి వ్రాత పోటీలను నిర్వహించారు. ఇందులో నుండి ప్రతి పాఠశాలకు ముగ్గురు విద్యార్థులను ఎంపిక చేసి 25.08.2025 న మండల స్థాయిలో పోటీలు నిర్వహించారు.మండల స్థాయి పోటీదారుల నుండి మండలానికి ముగ్గురు చొప్పున విద్యార్థులను ఎంపిక చేశారు.



## తండ్రి క్రీడాకారుడు... కుమారుడు శిక్షకుడు!

ఖమ్మం క్రీడలు: ప్రభుత్వ ఉద్యోగుల రాష్ట్రస్థాయి పోటీల కోసం జిల్లా జట్లను సిద్ధం చేస్తున్న క్రమంలో 50 ఏళ్ల పంచాయతీ కార్యదర్శి రమణ బాస్కెట్‌బాల్ ఆడేందుకు సిద్ధం కాగా ఆ జట్టుకు అతని కుమారుడు శరత్ చంద్ర కోచ్‌గా వ్యవహరించారు. తనయుడు చెప్పిన నియమ నిబంధనలను అనుసరిస్తూ తండ్రి బాస్కెట్‌బాల్ ఆడి జిల్లా జట్టులో స్థానం సాధించారు. రెండున్నర దశాబ్దాల కిందట బాస్కెట్‌బాల్ సీనియర్ క్రీడాకారుడు ఎం.వి.రమణ ఇప్పుడు పంచాయతీ కార్యదర్శిగా సత్తుపల్లి మండలంలో పని చేస్తున్నారు. ఆడిన అలవాటు, అనుభవం ఉన్న రమణ జిల్లా జట్టులో స్థానం కోసం ఆడేందుకు క్రీడాకారుడిగా సర్దార్ పటేల్ స్టేడియానికి వచ్చారు. ఆయన కుమారుడు శరత్ ప్రస్తుతం సర్దార్ పటేల్ స్టేడియం బాస్కెట్‌బాల్ శిక్షకుడిగా ఉన్నారు. కుమారుడు కోచ్‌గా నిబంధనలు చెబుతుంటే తండ్రి క్రీడాకారుడిగా ఆడారు. పాతికేళ్ల క్రితం తను చేయి పట్టుకొని ఆడించిన కుమారుడే ఇప్పుడు తండ్రిని క్రీడాకారుడిగా ఆడించాల్సి రావడంతో పలువురు ఆసక్తిగా చర్చించుకున్నారు.

## ప్రజలు రోడ్డుపైకి రాకుంటే దేశంలో ఎన్నికలే ఉండవు: పరకాల ప్రభాకర్



ఖానాపురం హవేలి: 'పూర్వం రోజుల్లో రాత్రికి రాత్రే సైనికులు వచ్చి ప్రజాస్వామ్యాన్ని తొలగించేవారు. ఇప్పుడు కళ్లముందే నెమ్మదిగా ప్రజాస్వామ్యాన్ని హత్య చేస్తున్నారు. దేశంలో ఓట్ల చోరీ చాలా ప్రణాళికాబద్ధంగా సాగుతోంది. ప్రజా స్వామ్యాన్ని కాపాడుకోవాలంటే ప్రజలందరూ రోడ్డుపైకి రావాల'ని ప్రముఖ రాజకీయ విశ్లేషకులు పరకాల ప్రభాకర్ పిలుపునిచ్చారు. ప్రత్యామ్నాయ పౌరసమూహం ఆధ్వర్యంలో ఖమ్మం భక్తరామదాసు కళాక్షేత్రంలో 'ఎన్నికల సంఘం ఎవరి పక్షం-బిహార్‌లో 65 లక్షల ఓట్ల గల్లంతు' అంశంపై ఆదివారం రాత్రి సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రభాకర్ మాట్లాడుతూ 2024లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ప్రజామోదంతో ఏర్పడింది కాదన్నారు. గెలిచే పరిస్థితి లేక 2023లోనే ప్రధాన ఎన్నికల కమిషనర్ నియామకంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని తప్పించి తన అనుచర మంత్రిని ప్రధాని నియమించుకున్నారన్నారు. 2024 ఎన్నికలకు ముందు అప్పటి ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామా చేసిన వెంటనే ఇద్దరు కమిషనర్లను నియమించారని, వారు వచ్చిన రెండు రోజుల్లోనే దేశ ఎన్నికల షెడ్యూలు ప్రకటించడం విస్మయానికి గురిచేసిందన్నారు. బిహార్, పశ్చిమ బెంగాల్లో ఏడు దఫాలుగా పోలింగ్ నిర్వహించడంపై అనుమానాలున్నాయన్నారు. ఒకే ఓటరు నాలుగు రాష్ట్రాల్లో ఓట్లు వేసేందుకు వీలుగా ప్రణాళిక రచించినట్లు అర్థమవుతోందన్నారు. 110 ప్రసంగాల్లో మోదీ ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా మాట్లాడినా ఒక్క నోటీసు ఇవ్వలేదన్నారు. మొదటి దఫా ఎన్నికల తర్వాత తొలి, తుది పోలింగ్ నమోదు శాతం ప్రకటించడానికి 11 రోజులు పట్టిందన్నారు. రెండో దఫా ఎన్నికల వివరాలను నేటికీ ఎన్నికల కమిషన్ ప్రకటించలేదన్నారు. దేశ చరిత్రలోనే ఎన్నడూ లేనట్టు తొలి, తుది పోలింగ్ నమోదులో 5కోట్ల ఓట్ల తేడా ఉందన్నారు. మొత్తం 79 స్థానాల్లో భారీగా అవకతవకలు చోటుచేసుకున్నాయని, ఆ తేడాతోనే ఎన్డీయే అధికారంలో ఉందన్నారు. బిహార్‌లో 65 లక్షల ఓట్ల తొలగింపు వివరాలు సుప్రీంకోర్టు ఆదేశాలతోనే ఎన్నికల కమిషన్ వెల్లడించిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సీసీఏ బాధ్యులు రవిమారుత్, ఐ.రమణారావు, దేవిరెడ్డి విజయ్, గోపినాథ్, మువ్వా శ్రీనివాస్, చిర్రా రవి పాల్గొన్నారు.

## నిజాం పరిపాలన అంతం కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి పిలుపునిచ్చిన గొప్ప కమ్యూనిస్టు యోధుడు రావి నారాయణ రెడ్డి

### సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్



కరీంనగర్, సెప్టెంబర్ 07(వాయిస్ టుడే): హైదరాబాద్ సంస్థానాన్ని పరిపాలిస్తున్న నిజాం నవాబుల పరిపాలన అంతం కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి పిలుపునిచ్చిన మహోన్నతమైన కమ్యూనిస్టు యోధుడు రావి నారాయణరెడ్డి అని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ కొనియాడారు.కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో రావి నారాయణరెడ్డి 34 వర్ధంతి కార్యక్రమం జరిగింది. నారాయణ రెడ్డి చిత్రపటానికి పంజాల శ్రీనివాస్ పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం కావాలని దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున జరుగుతున్న ఉద్యమాలకు ఆకర్షితుడైన రావి నారాయణరెడ్డి స్వాతంత్ర్య ఉద్యమం సందర్భంగా అనేక పోరాటాలలో పాల్గొని జీవితం గడిపారని, హైదరాబాద్ సంస్థానం నిజాం నవాబుల పాలనలో మగ్గుతున్న ప్రజలకు అండగా నిలిచేందుకు ఆంధ్ర మహాసభలో చేరి ప్రజలను చైతన్య పరచడానికి అనేక కార్యక్రమాలు నిర్వహించారని,వెట్టి చాకిరి రద్దు కావాలని,బానిసత్వం పోవాలని, ప్రజలను చిత్రహింసలు చేస్తున్న నిజాం రజాకార్ మూకలను ఎదిరించడానికి అనేక గ్రామాల్లో సంఘాలు ఏర్పాటు చేశారని,సాయిద రైతాంగ పోరాటం ద్వారానే నిజాం నవాబులు ఎదుర్కోగలమని 1947 సెప్టెంబర్ 11న బద్దం ఎల్లారెడ్డి,మక్దుం మొహియుద్దీన్ లతో కలిసి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన అగ్ర నాయకుల్లో రావి నారాయణరెడ్డి ఒకరని,ఆ పోరాట ఫలితంగా 10 లక్షల ప్రభుత్వ ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర ఉందని,తన వాటాకు వచ్చిన భూమిని కూడా పేదలకు పంచిన గొప్ప నాయకుడని,1952 లో జరిగిన మొట్టమొదటి పార్లమెంటు ఎన్నికల్లో నల్గొండ నుండి పోటీ చేసి ఆనాటి ఎన్నికల్లో జవహర్లాల్ నెహ్రూ కంటే అత్యధిక మెజారిటీతో ఎంపీగా గెలుపొందారని,ఆనాటి పార్లమెంటు భవనాన్ని కూడా రావి నారాయణరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగిందని శ్రీనివాస్ గుర్తు చేశారు.రావి నారాయణరెడ్డి ఆశయాలను, లక్ష్యాలను నాయకత్వం ముందుకు తీసుకెళ్లడానికి సిపిఐ శ్రేణులు కంకణ బదులు కావాల్సిన అవసరం ఉందని శ్రీనివాస్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్,జిల్లా కౌన్సిల్ సభ్యులు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్,పైడిపల్లి రాజు,న్యాలపట్ల రాజు,బూడిద సదాశివ,శాఖ కార్యదర్శులు చెంచల మురళి, గామినేని సత్యం,నగునూరి రమేష్, నాయకుల నల్లగొండ శ్రీనివాస్, నునావత్ శ్రీనివాస్,పి.సాంబయ్య పాల్గొన్నారు.



## పది లక్షల ఎకరాల్లో ఆయిల్‌పాం సాగు లక్ష్యం: తుమ్మల

అశ్వారావుపేట: వేంసూరు మండలం కల్లూరిగూడెం పరిశ్రమ ఏర్పాటు తర్వాత అశ్వారావుపేటలో పామాయిల్ పరిశ్రమ రెండో యూనిట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. అశ్వారావుపేట పామాయిల్ పరిశ్రమను ఆదివారం ఆకస్మికంగా సందర్శించారు. పరిశ్రమ ఆసాంతం తిరిగి చూశారు. ప్రస్తుతం గెలల క్రషింగ్, తరచూ తలెత్తుతున్న ఇబ్బందులు, ఏఏ భాగాల్లో ఎక్కువగా మరమ్మతులు వస్తున్నాయో తెలుసుకున్నారు. శాశ్వత పరిష్కార మార్గాలు అడిగి తెలుసుకున్నారు. టీజీ ఆయిల్‌ఫెడ్ జీఎం సుధాకర్‌రెడ్డి, ప్లాంట్స్ అండ్ ప్రాజెక్టు మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి, పరిశ్రమ మేనేజర్ నాగబాబు వివరాలు తెలిపారు. అనంతరం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ... రాష్ట్రంలో 20 లక్షల ఎకరాల్లో సాగుకు అనుకూలంగా ఉందని ముందుగా 31 జిల్లాల్లో పది లక్షల ఎకరాల్లో సాగు చేపట్టాలనేదే తన లక్ష్యమన్నారు. ప్రతి ఉమ్మడి జిల్లాలో ఒక పరిశ్రమ ఏర్పాటు దిశగా ఆయిల్‌ఫెడ్, ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉన్నాయని స్పష్టం చేశారు. ఆయిల్‌పాం రైతులకు భరోసా కల్పించేలా టన్ను గెలలకు రూ.25 వేలు ఇవ్వాలని కేంద్రాన్ని కోరినట్లు పేర్కొన్నారు. అప్పారావుపేట పామాయిల్ పరిశ్రమ మేనేజర్ కల్యాణ్, టీజీ ఆయిల్‌ఫెడ్ సలహా మండలి సభ్యుడు ఆలపాటి రామచంద్రప్రసాద్, బండి భాస్కర్ ఉన్నారు.



## కుమార్తె మరణానికి కారణమని తండ్రి హత్య

కల్వకుర్తి టౌన్: తన కుమార్తెకు చేతబడి చేసి ఆత్మహత్య చేసుకోవడానికి తండ్రే కారణమనే కక్షతో కుమారుడు ఆయన్ని అంతమొందించాడని కల్వకుర్తి డీఎస్పీ కార్యాలయంలో సీఐ బి.నాగార్జున, ఎస్సై మాధవరెడ్డిలతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ సాయిరెడ్డి వెంకట్‌రెడ్డి వివరాలు తెలిపారు. పట్టణానికి చెందిన చాగొండ బాలయ్య(75) హత్య కేసుకు సంబంధించిన కారణాలను వివరించారు. పట్టణంలో వాసవినగర్‌కు చెందిన బీరయ్య కుమార్తె ఇటీవల ఆత్మహత్యకు పాల్పడింది. అందుకు తన తండ్రి చేతబడి చేయడమే కారణమని ఓ స్వామిజీ చెప్పిన మాటలు నమ్మిన బీరయ్య తరచూ తండ్రితో గొడవ పడేవాడన్నారు. ఈనెల 3న పొలానికి వచ్చిన బాలయ్యను ముందుగా వేసుకున్న పథకం ప్రకారం తన మేనల్లుడు వోరే అంజి సహకారం అందించగా...పెద్ద కర్రతో తండ్రిని విచక్షణారహితంగా కొట్టడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఆ సమయంలో ప్రత్యక్షంగా చూసిన జీతగాడు రామచంద్రంను సైతం ఎవరికైనా చెబితే చంపేస్తామని బెదిరించడంతో ఆయన పరారయ్యాడు. అప్పటికే అంజి తెచ్చిన కారు డిక్కీలో బాలయ్య మృతదేహాన్ని ఉంచి వంగూరు మండలం డిండిచింతపల్లి డీఎల్ఐ కాల్వ వద్దకు తీసుకెళ్లారు. అక్కడ బాలయ్య మృతదేహంపై ఉన్న బంగారాన్ని తీసుకుని గుర్తు పట్టకుండా తలను, మొండేన్ని వేరు చేసి దుందుభి వాగులో పడేసి అక్కడి నుంచి పరారయ్యారు. తండ్రి ఇంటికి తిరిగి రాకపోవడంతో మరో కుమారుడు మల్లయ్య ఈనెల 4న పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అసలు విషయం బయటపడింది. తల, మొండెం భాగాల కోసం మూడు రోజుల పాటు పోలీసులు వెతికి పట్టుకున్నారు. ఈనెల6న రాత్రి మండల పరిధిలోని తాండ్ర రహదారిపై బీరయ్య, అంజిలను అరెస్టు చేశామని రిమాండుకు తరలిస్తామన్నారు. హత్యకు ఉపయోగించిన కారు, ద్విచక్రవాహనం, బంగారం, చరవాణులను స్వాధీనం చేసుకున్నారు. హత్య కేసును ఛేదించడంలో కల్వకుర్తి సీఐ నాగార్జున, ఎస్సైలు మాధవరెడ్డి, మహేశ్‌గౌడ్, వెంకట్‌రెడ్డిలతో పాటు పోలీసులు హరీశ్‌గౌడ్, మల్లేశ్, లింగం, శ్రావణ్, చిరంజీవి, నజీరోద్దిన్, హోంగార్డులు మోహన్, లక్ష్మణ్, రాములుకు జిల్లా వైభవ్ రఘునాథ్ గైక్వాడ్ ప్రకటించిన నగదు బహుమతులను డీఎస్పీ అందజేశారు.



## ఆలయాల మూసివేత

అలంపూర్, మహబూబ్‌నగర్: చంద్ర గ్రహణం సందర్భంగా అలంపూర్ బాలబ్రహ్మేశ్వర స్వామి, అయిదో శక్తిపీఠమైన జోగులాంబ ఆలయాలను ఆదివారం మధ్యాహ్నం 1 గంటకు అర్చకులు మూసివేశారు. సోమవారం ఆలయాల శుద్ధి, సంప్రోక్షణ అనంతరం ఉదయం 8.30 గంటలకు మహా మంగళహారతితో దర్శనం తిరిగి ప్రారంభమవుతుందని ఈవో దీప్తి తెలిపారు. మల్దకల్ ఆదిశిలాక్షేత్రంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజల అనంతరం ఆదివారం మధ్యాహ్నం 12.55 గంటలకు అర్చకులు భక్తులతో కలిసి మూసివేశారు. శుద్ధి, సంప్రోక్షణం అనంతరం సోమవారం ఉదయం 8 గంటలకు మహామంగళహారతితో తెరుస్తారని ఈవో సత్య చంద్రారెడ్డి వెల్లడించారు. మన్యంకొండ లక్ష్మీవేంకటేశ్వరాలయం, కురుమూర్తిస్వామి, బీచుపల్లి ఆంజనేయస్వామి, ఉమామహేశ్వరం, మద్దిమడుగు ఆంజనేయస్వామి, వట్టెం వేంకటేశ్వరస్వామి, రంగనాయకస్వామి, మహబూబ్‌నగర్‌లోని సింహగిరి లక్ష్మీనృసింహస్వామి, పిల్లలమర్రి దారిలోని వేంకటేశ్వరాలయం కట్టేశారు. సంప్రోక్షణ అనంతరం ఆర్జిత సేవలు కొనసాగుతాయని పురోహితులు తెలిపారు.